  300 కిలోలకు వచ్చిన కమ్మీలు = 15

  ఒక కమ్మీ బరువు = 300 ÷ 15 = 20 కిలోగ్రాములు

  ఒక కిలో కమ్మీ ధర = 75 రూపాయలు

  ఒక కమ్మీ ధర = 75 X 20 = 1500 రూపాయలు

- 1980 ఇటుకలకు 19,800 రూపాయిలు చెల్లించింది. అయితే ఒక్కొక్క ఇటుక వెల ఎంత?

  1980 ఇటుకలకు చెల్లించిన డబ్బు = 19,800 రూపాయలు

  ఒక్కొక్క ఇటుక వెల = 19,800 ÷ 1980 = 10

  ఒక్కొక్క ఇటుక వెల = 10 రూపాయలు

- 1980 ఇటుకలను ఉపయోగించి, 12 వరుసల గోడను తాపీమేస్త్రి కట్టాడు. ఒక వరుసకు కట్టిన ఇటుకలు ఎన్ని?

ఇటుకలు = 1980

తాపీమేస్త్రి కట్టిన గోడ వరుసలు =12

ఒక వరుసకు కట్టిన ఇటుకలు = 1980 ÷ 12

ఒక వరుసకు కట్టిన ఇటుకలు = 165

## 1. క్రింది సమస్యలు సాధించండి.

అ) 72 పువ్వులను నాలుగు సమాన భాగాలుగా చేసిన, ఒక్కొక్క భాగంలో ఎన్ని పూలు ఉంటాయి?

ఆ) ఒక పెన్ను ఖరీదు రూ. 6. అయితే, రూ.864కి ఎన్ని పెన్నులు కొనగలము?

ఇ) 8 మంది పిల్లలు సర్కస్‌కు వెళ్లి రూ.360 ఇచ్చి టికెట్లు కొన్నారు. అయితే ఒక్కొక్క టికెట్ వెల ఎంత?

ఈ) 5 మందికి 30 లడ్డూలు సమానంగా పంచితే, ఒక్కొక్కరికీ ఎన్ని లడ్డూలు వస్తాయి?

ఉ) నలుగురు పిల్లలు ఒక్కొక్కరికి రూ. 80 పంపిణీ చేసిన, ప్రతి పిల్లవాడికి ఎంత డబ్బు వస్తుంది?

ఊ) బుజ్జమ్మ తన తోటలో 5 కిలోల బంతిపూలను తెచ్చి సంతలో అమ్మింది. ఆమెకు 960 వచ్చింది. బుజ్జమ్మఒక కిలో పూలను ఎన్ని రూపాయలకు అమ్మింది?

ఎ) ఒక బెంచ్‌లో నలుగురు విద్యార్థులు కూర్చోవచ్చు. 36మంది ఎన్ని బెంచీలపై కూర్చోగలరు?

ఏ) రామయ్య తన తోటలో 598 సపోటా చెట్లను 26 వరుసలో సమానంగా ఉండేటట్లు నాటాడు. అయితే ప్రతి వరసలో ఉండే సపోటా చెట్లు ఎన్ని?

## 2. తెలుసుకొని చర్చించండి

క్రింది పట్టికలో పంటలు పంపిణీ ఇవ్వబడింది. ఈ పట్టికలో కొన్నిచోట్ల అక్షరములు రాతలు చెరిగిపోయినవి. దీనిని మరలా పూరించటానికి సహాయము చేయండి?

| పంట | మొత్తం దిగుబడి (సంచుల్లో) | మొత్తం దిగుబడిలో సగం (సంచుల్లో) | మొత్తం దిగుబడిలో పావు వంతు (సంచుల్లో) |
|---|---|---|---|
| జొన్న | 24 | | |
| శనగ | 32 | | |
| వరి | 40 | 20 | |
| మినుము | | | 5 |
| రాగి | 22 | | ఐదున్నర (5.5) |

■ పిచ్చయ్యకు 40 ఎకరాల పొలం వుంది. ఆయన ఇద్దరు పిల్లలు అర్జున్ మరియు రాణిలకు ఈ పొలాన్ని సమానంగా పంచాడు. వారి తరువాతి తరంలో ఆ పొలం ఎలా పంచబడిందో ఈ క్రింది చిత్రంలో చూద్దాం.




- 40ని రెండు సమాన భాగములుగా పంచండి?

$40 \div 2 =$ ____

- 20 ని రెండు సమాన భాగములుగా పంచండి?

$20 \div$ ____ $= 5$

- 20ని నాలుగు సమాన భాగములుగా పంచండి?

$20 \div 4 =$ ____

**ఉపాధ్యాయునికి సూచనలు :** భూమి లేదా ఇతర సామాగ్రి సమానంగా విభజించడం ద్వారా పంచడం యొక్క అవగాహనను చర్చించండి.

### 3. కింది సమస్యలు సాధించండి.

2) 8 (

4) 24 (

6) 36 (

5) 40 (

8) 32 (

7) 56 (

12) 876 (

34) 758 (

26) 386 (

35) 385 (

18) 3218 (

27) 567 (


SGK



## చర్చ కోసం....

- ఈ చిత్రంలో ఏమేమి కనబడుతున్నాయి?
- ఈ చిత్రంలో పిల్లలు ఏఏ పనులు చేస్తున్నారు?
- పిల్లలు పెద్దల పట్ల గౌరవంగా, ప్రేమగా ఉండాలంటే పెద్దలు ఏం చేయాలి?
- పిల్లల్లో ప్రకృతి పట్ల బాధ్యతను ఎలా పెంపొందింపచేయాలి?
- ఆడపిల్లలను గౌరవంగా చూడడానికి మగపిల్లలకు మీరేం నేర్పుతారు?

# 5వ పాఠం

# పిల్లల పెంపకం మన బాధ్యత

ఇవి నేర్చుకుందాం

| | | | | |
|---|---|---|---|---|
| ఐ | ద | ధ | ష | ళ |
| ై | ్ద | ్ధ | ్ష | ్ళ |

కొలతలు

1. బొమ్మను చూచి, పదాలు చదవండి



ఐస్క్రీం



ధనం




మిషన్



ఐదుగురు



తాళం



లస్సీ

ఉపాధ్యాయునికి సూచన : ప్రతీ అభ్యాసకునిచే వేలితో అన్ని చిత్రాలను గుర్తించి వాటి కింది పదాలను చదివించాలి.

ఐ

| | | | |
|---|---|---|---|
| ఐకమత్యం | ఐదవతనం | ఐశ్వర్యం | ఐదుగురు |

ఐ ఐ

ధ

| | | | |
|---|---|---|---|
| ధర | ధనం | ధగ ధగ | ధవళ |

ధ ధ

ద

| | | | |
|---|---|---|---|
| దశ | దవడ | దండం | దయ |
| దహనం | దడ | దశకం | దండగ |

ద ద

ష

| | | | | |
|---|---|---|---|---|
| భాష | ఉష | విషయం | విషం | మేషం |
| వేషం | మిషన్ | రోషం | భూషణం | షండం |

ష ష

ళ

| | | | | |
|---|---|---|---|---|
| తాళం | మేళం | గళం | తళతళ | చోళ |

ళ ళ

ైౖ

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| చైను | టైరు | పైరు | గైడు | బైకు | జైలు | తైలం |

చై చై

ద్ద

| | | | |
|---|---|---|---|
| అద్దము | ముద్దు | మిద్దె | ఎద్దు |
| హద్దు | శబ్దం | బద్ధకం | కొలబద్ద |

ద్ద ద్ద

ష్ష

| | | | |
|---|---|---|---|
| ఆయుష్షు | వర్షము | పెన్సను | కర్షకుడు |

ష్ష ష్ష

ళ్ళ

| | | | | |
|---|---|---|---|---|
| పెళ్ళి | పళ్ళు | కాళ్ళు | ముళ్ళు | కళ్ళెం |

ళ్ళ ళ్ళ

**1. కింది ప్రశ్నలకు సమాధానములు చెప్పండి.**

1. పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర ఎలాంటిది?

-----------------------------------------------

-----------------------------------------------

2. పిల్లలను ఏ వయస్సు నుండి తీర్చిదిద్దాలి?

-----------------------------------------------

-----------------------------------------------

3. పిల్లలకు ఆటలు పాటలు దేనికి దోహదపడతాయి?

-----------------------------------------------

4. తల్లిదండ్రులు పిల్లలతో ఏ విధంగా ఉండాలి?

-----------------------------------------------

-----------------------------------------------

5. పిల్లలను పెంచడంలో తల్లి పాత్ర ముఖ్యమా, తండ్రి పాత్ర ముఖ్యమా?

-----------------------------------------------

-----------------------------------------------

## ▪ కొలత

**గుర్తుంచుకోవాలి**

**1 సెం.మీ = 10 మి.మీ.**

**100 సెం.మీ = 1 మీటర్**

**1000 మీ = 1 కి.మీ.**




**చిత్రం ఆధారంగా క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.**

- రేసులో వెనుక ఎవరున్నారు?
- ఇంకా ఎన్ని మీటర్లు పరిగెత్తిన, ప్రియాంక గెలవగలదు?
- వనజ వెనుక రూపా ఎంతదూరంలో ఉంది?

**ఉపాధ్యాయునికి సూచనలు :** ఎక్కువ దూరాలను కొలవడానికి కిలోమీటర్‌ని, తక్కువ దూరాన్ని కొలవడానికి మీటర్‌ను మరియు చాలా తక్కువ దూరాన్ని కొలవడానికి సెంటీమీటర్‌ను ఉపయోగించాలని అభ్యాసకులకు తెలిజేయండి. కిలోమీటరును కి.మీ. అని, మీటర్‌ను మీ. మరియు సెంటిమీటర్‌ను సెం.మీ. అని కూడా రాస్తారని చెప్పండి. చాలా చిన్న పొడవును మిల్లీమీటర్లలో కొలుస్తారని, దీనిని మి.మీ. అని వ్రాస్తారు అని అభ్యాసకులకు చెప్పండి.

- కొలవడానికి వివిధ రకాల ప్రమాణాలు ఉన్నాయి.

1 సెంటీ మీటర్






ప్రతి పొడవును కొలవండి మరియు వ్రాయండి.

- మేకు ______ సెం.మీ.
- పెన్సిల్ ______ సెం.మీ.
- చరవాణి ______ సెం.మీ

- గోడపై ఒక మీటర్ దూరం వుండేలా రెండు గుర్తులను పెట్టండి.

ఆలోచించండి మరియు ఖాళీలు పూరించండి.

- మేము రెండు నగరాల మధ్య దూరాన్ని.................... తో కొలుస్తాము.
- గోరు వెడల్పును ................ తో కొలుస్తారు.

**ఉపాధ్యాయునికి సూచనలు :** సమీపంలోని సాధారణ వస్తువుల పొడవును అంచనా వేయడానికి వాస్తవ కొలత ద్వారా వాటిని ధృవీకరించడానికి అభ్యాసకులకు సహాయం చేయండి. పునరావృత అంచనాలు మరింత ఖచ్చితమైన అంచనాలను ఇస్తాయని తెలియజెప్పండి.

■ బరువు గురించి తెలుసుకోండి.

| | | |
|---|---|---|
| 1 కిలోగ్రాము | = | 1000 గ్రాములు |
| అర కిలోగ్రాము | = | 500 గ్రాములు |
| క్వార్టర్ కిలోగ్రాము లేదా పావు కిలోగ్రాము | = | 250 గ్రాములు |

■ మీ బరువు ఎంత? తూకం వేసి రాయండి. ..........................................

■ మీ స్నేహితుడి బరువు ఎంత ? ..........................................

■ తూకం వేసిన తర్వాత మీది లేదా మీ స్నేహితుడి బరువులో ఎవరి బరువు ఎక్కువగా ఉందో చెప్పండి. ..........................................








■ ఒక కాలీ ఫ్లవర్ బరువు ఎంత?

■ షర్మిల 1 కిలో చక్కెరను కొనుగోలు చేసి, అది బరువును బట్టి అది 1 కిలో లేదని ఆమె భావించింది. చక్కెర తూకం వేసేందుకు మరో దుకాణానికి వెళ్లగా అందులో 900 గ్రాములు ఉన్నట్లు తేలింది. షాపువాడు షర్మిలకి ఎంత తక్కువ పంచదార ఇచ్చాడు?

■ తక్కువ చక్కెర లేదా తక్కువ బరువు గురించి మీరు ఎక్కడ ఫిర్యాదు చేస్తారు?

**ఉపాధ్యాయునికి సూచనలు :** ముందుగా బరువు గురించి వివరణ ఇవ్వండి. అభ్యాసకులకు కిలోగ్రాములు, గ్రాములు వంటి బరువు యూనిట్లతో ప్రయోగాత్మక అనుభవాన్ని అందించడం ద్వారా బరువు యొక్క యూనిట్లపై వారి అవగాహన అభివృద్ధి చేయడంలో సహాయపడండి. భారీ వస్తువుల బరువును కొలవడానికి కిలోగ్రాము ఉపయోగించబడుతుంది. తక్కువ బరువు ఉన్న వస్తువులను తూకం వేయడానికి గ్రామును అని అభ్యాసకులకు తెలియజెప్పాలి.

- 5 కి.గ్రా గోధుమలు 100 రూ॥లు అయిన 25 కి.గ్రా. గోధుమలు ఎంత?
- 25 కి.గ్రా గోధుమలు కొనడానికి మీరు ఏ ఏ నోట్లు ఎన్నెన్ని ఇస్తారో రాయండి?




## బరువు ప్రమాణాలు

ఇదేవిధముగా ఎక్కువ బరువు వున్న వస్తువులు కొలవడానికి పెద్ద బరువులు వున్నాయి.




శారద కూరగాయలు కొనడానికి మార్కెట్ వెళ్ళింది. క్రింది వున్న ధరలను చూసి, ఆమె మొత్తము ఎన్ని రూపాయల కూరగాయలు కొనుగోలు చేసింది?

| క్రమ సంఖ్య | కూరగాయల పేర్లు | కిలో ధర | ఎన్ని కిలోలు తీసుకుంది | చెల్లించిన రూపాయిలు |
|---|---|---|---|---|
| 1 | బంగాళాదుంప | 20 | 2 కిలో గ్రాములు | --------------- |
| 2. | ఉల్లిపాయ | 15 | 1 కిలో గ్రాము | --------------- |
| 3. | టమాటా | 25 | 3కిలో గ్రాములు | --------------- |
| 4. | బీరకాయ | 10 | అరకిలోగ్రాముల | --------------- |
| | | | మొత్తం రూపాయిలు | --------------- |

**ఉపాధ్యాయునికి సూచనలు :** ఏదైనా దుకాణము నుండి వస్తువులు కొనుగోలు చేసినపుడు అందుకు సంబంధించిన బిల్లును దుకాణాదారుని వద్ద నుండి తప్పనిసరిగా అడిగి తీసుకొనవలెనని అభ్యాసకులకు అవగాహన కల్పించండి. బిల్లు ఉపయోగము గురించి చర్చించండి. మీరు కొనుగోలు చేసిన వస్తువులు నిర్ణీత బరువు కంటే తక్కువగా ఉన్నదని మీరు భావిస్తే, దానిని మళ్ళీ తూకం వేసి చూపించమని దుకాణదారుని అడిగే విధంగా అవగాహన కల్పించండి. దుకాణాదారుని తూకాలు నిర్దేశించిన ప్రమాణాలలో లేవని భావిస్తే తూనికలు కొలతలశాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని అవగాహన కల్పించండి.

■ అమ్మ ఒక పెద్ద రొట్టె తయారు చేసింది. దానిని రెండు సమానా భాగములు చేసింది. ఆ సమాన భాగములను మళ్ళీ రెండు సమభాగములుగా చేసి, తన పిల్లలు రాణి మరియు రంగాలకు ఇచ్చింది. క్రింది బొమ్మ చూసి ఎవరికి ఎంత వచ్చిందో చెప్పండి.

| | ఇలా పిలుస్తాం | ఇలా రాస్తాం | ఇలా చదువుతాం |
|---|---|---|---|
|  | పూర్తి | పూర్తి | ఒకటి |
|  | సగం | రెండు సమాన భాగములలో ఒక భాగం | సగం 1/2<br>ఒకటి బై రెండు |
|  | నాలుగో వంతు | నాలుగు సమాన భాగములలో ఒక భాగం | పావు 1/4<br>ఒకటి బై నాలుగు |




- రొట్టెలో ఎంత భాగం మిగిలింది?
- రంగా రొట్టెలో ఎంత భాగం తిన్నాడు?
- రాణి రొట్టెలో ఎంత భాగం తిన్నది?
- ఒకవేళ అమ్మ రొట్టెను మూడు సమాన భాగములు చేస్తే క్రింది విధంగా పంచుతుంది.

పిల్లలకు అంతకు ముందుకంటే ఎక్కువ భాగం దొరుకుతుందా?


మొత్తము 1


మూడింట రెండు వంతులు = 2/3


మూడింట ఒక వంతు 1/3

**ఉపాధ్యాయునికి సూచనలు :** ఇలాంటి అనేక ఇతర రోజువారీ ఉదాహరణలను తీసుకొని అభ్యాసకులతో చర్చించండి. కాగితములను మడిచి, గులకరాళ్ళ సహాయంతో కూడా భాగములను చర్చించండి. బరువులను తూచడానికి ఇప్పుడు ఉపయోగిస్తున్న డిజిటల్ యంత్రాలలో బరువును కొలిచేటపుడు యంత్రము సున్నాకు సెట్ చేయబడిందని నిర్ధారించుకొనవలయునని అవగాహన కల్పించండి. డిజిటల్ యంత్రాన్ని మీ దగ్గర్లో ఎక్కెడెక్కడ ఉపయోగిస్తున్నారో చర్చించండి.

# ద్రవాలు - కొలతలు

చుక్కమ్మ కు రెండు ఆవులు ఉన్నాయి. ఆమె ఆ ఆవుల నుండి పాలు పితికి పాలకేంద్రంలో పాలు పోసేది.



ఆ పాలకేంద్రంలో పాలు కొలవడానికి కొలపాత్రలు ఉన్నాయి.




1 లీటరు = 1000 మిల్లీ లీటర్లు

అర్ధ లీటరు = 500 మిల్లీ లీటర్లు

రోజువారీ జీవితంలో ద్రవాలను లీటర్లలో కొలుస్తారు. పాలు, నీరు, నూనె, పెట్రోల్, డీజిల్ వంటి ద్రవపదార్థాలను లీటర్లు / మిల్లీలీటర్లలో కొలుస్తారు. మీరు విభిన్నమైన అనేక ఉదాహరణలను కనుగొనవచ్చు.




కొలిచే జాడి లీటర్లలో సామర్థ్యం



- 1 లీటర్ బాటిల్ నింపడానికి 500 మి.లీ ఎన్ని సీసాలు అవసరం అవుతాయి?
- 1 లీటర్ బాటిల్ నింపడానికి 250 మి.లీ. ఎన్ని సీసాలు అవసరం అవుతుంది?
- 2 లీటర్ బాటిల్ నింపడానికి 500 మి.లీ. ఎన్ని సీసాలు అవసరం అవుతుంది?
- 2 లీటర్ బాటిల్ నింపడానికి 250 మి.లీ. ఎన్ని సీసాలు అవసరం అవుతాయి?




## కింది వాటిని సరిపోల్చండి / జతపరచండి

ఎ) సుమారు 1 లీటర్

బి) సుమారు 20 లీటర్లు

సి) సుమారు 500 లీటర్లు

డి) సుమారు 15 లీటర్లు



ఒక చెంచా తేనె, ఒక సీసాలో సిరప్ వంటి తక్కువ మొత్తంలో ద్రవాలను ఎలా కొలుస్తాము? సాచెట్‌లో షాంపూ, ఇంజెక్షన్‌లో తీసుకున్న మందు మొత్తాలు మొదలైన చిన్నమొత్తాలను, కొలవటానికి మిల్లీలీటర్లను ఉపయోగిస్తారు.

చుక్కమ్మ తన మనుమరాలుకు దగ్గు ఉందని డాక్టర్ వద్దకు తీసుకెళ్ళింది. డాక్టర్ 180 మి.లీ. టానిక్ మందు ఇచ్చింది. ఈ మందును రోజుకు 20 మి.లీ వేసుకోవాలని సూచించింది. ఆ టానిక్ ఎన్ని రోజులకు వస్తుంది?



పాఠశాలలో పిల్లలందరికీ దగ్గు నియంత్రణకు ఒక్కొక్కరికి 100 మి.లీ. చొప్పున 35 మంది పిల్లలకు ఇవ్వడానికి ఎంత మందు కావాలి?

- 1 లీ. మందును ఎంతమంది పిల్లలకు ఇవ్వవచ్చు?
- 5 లీ. మందు తీసుకెళితే ఎంత మందు మిగులుతుంది?





కింది వాటిని సరిపోల్చండి / జతపరచండి.

| | |
|---|---|
| చిన్న షాంపూ ప్యాకెట్ | 500 మి.లీ. |
| పాల ప్యాకెట్ | 5 మి.లీ |
| మజ్జిగ ప్యాకెట్ | 10 మిలీ |
| దోమలను నిరోధించే రీఫిల్ | 200 మి.లీ |

## అనుకూలమైన యూనిట్లను ఎంచుకోండి (లీటర్ లేదా మిల్లీ లీటర్)

అ) ఒక బాటిల్ హెయిర్ ఆయిల్ = ----------------------

ఆ) ఒక గ్లాసు జ్యూస్ = ----------------------

ఇ) దగ్గు సిరప్ బాటిల్ = ----------------------

ఈ) ఒక డీజిల్ డబ్బా = ----------------------

ఉ) ఒక సీసా పాలు = ----------------------

ఊ) ఒక బకెట్ నీరు = ----------------------

## కింది ఖాళీలను పూరించండి.

అ) 1లీ = -------------------- మి.లీ.

ఆ) 2 లీ 300 లీ = -------------------- మి.లీ.

ఇ) 2 లీ. + 1లీ. 500 మి.లీ = -------------------- మి.లీ.

ఈ) 500 మి.లీ + 500 మి.లీ = -------------------- మి.లీ.

ఉ) 4 లీ 500 మి.లీ - 2 లీ. 500 మి.లీ = -------------------- మి.లీ.

ఊ) 1 లీ. - 750 మి.లీ = -------------------- మి.లీ.

ఎ) 2 లీ. 250 మి.లీ X 4 = ---------------------- లీ.

ఏ) 5 లీ. 500 మి.లీ X 2 = ---------------------- లీ.

ఐ) 500 మి.లీ X 2 = -------------------- మి.లీ.

6వ పాఠం

# చట్టాలను తెలుసుకుందాం

ఇవి నేర్చుకుందాం

| ఏ | ఒ | స | ణ |
|---|---|---|---|
| ే | ొ | ్న | ్ణ |

సమయం, క్యాలెండర్

## 1. బొమ్మను చూచి, పదాలు చదవండి



ఏరువాక



ఒంటరి



సన్నాయి



రుణం



వేప



కొండ

ఒ

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఒడి | ఒప్పు | ఒత్తిడి | ఒడిదుడుకు | ఒత్తు | ఒంటె |

ఒ ఒ

స

| | | | | |
|---|---|---|---|---|
| సంపద | సంసారం | సబల | సకల | సగం |

స స

ణ

| | | |
|---|---|---|
| కరుణ | ఆభరణము | భోషాణము |

ణ ణ

సే

| | | | |
|---|---|---|---|
| సేవ | తేలిక | సేతువు | దేవుడు |
| చేతులు | తేనెటీగ | నేను | పేను |

సే సే

సొ

| | | | |
|---|---|---|---|
| సొంత | బొంత | పొగమంచు | కొలత |
| గొంతు | సొగసు | పొలము | పొంగలి |

సొ సొ

స్స

| | | | |
|---|---|---|---|
| సరస్సు | బస్సు | లస్సీ | మనస్సు |
| శిరస్సు | కస్సుబుస్సు | వయస్సు | తుస్సు |

స్స స్స

1. అక్షరాలను కలిపి పదాలు రాయండి.

సం
- త
- చి
- దు

ఏ
- రు
- కం
- పుగా

**2. మీరు సమయానికి చేసే పనులను టిక్ ( ✓ ) తో సూచించండి.**

1. నేను రోజూ ఉదయం 5 గం.లకు నిద్ర లేస్తాను ( )
2. నా పనులన్నీ సమయానికి చేస్తాను. ( )
3. రాత్రి ఆలస్యంగా పడుకుంటాను. ( )
4. అక్షర కేంద్రానికి సమయానికి వెళతాను. ( )
5. ఏ రోజు పాఠాలు ఆ రోజు చదువుతాను. ( )

**3. తప్పు ( × ) ఒప్పు ( ✓ )లను గుర్తించండి.**

1. ముద్దాయి దొరికిన వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలి ( )
2. ఎఫ్.ఐ.ఆర్. లో పూర్తి వివరాలు ఉండవు ( )
3. ముద్దాయి వివరాలు పోలీస్ వారికి మౌఖికంగానైనా ఇవ్వవచ్చు. ( )
4. ఎఫ్.ఐ.ఆర్ పై ముద్దాయి సంతకం చేయాలి. ( )
5. ఎఫ్.ఐ.ఆర్. నకల ఫిర్యాదుదారుడు పొందవచ్చు ( )
6. ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయకుండా ముద్దాయి గురించి విచారణ చేయవచ్చు. ( )

■ గడియారంలో ఎన్ని గంటలో రాయండి.



నిముషముల ముల్లు 12 మీ ఉండి, గంటల ముల్లు ఏ అంకె మీద ఉంటే అన్ని గంటలు అయినట్టు. ఉదహరణకు గంటల ముల్లు 3 మీద ఉండి నిముషముల ముల్లు 12 మీద ఉంటే సమయము 3 గంటలు అయినట్టు.



పన్నెండు గంటలు



____ గంటలు



____ గంటలు



____ గంటలు




___ గంటలు




___ గంటలు




___ గంటలు




___ గంటలు

**ఉపాధ్యాయునికి సూచనలు** : గడియారంలో సమయం చూసి చెప్పే విధముగా అభ్యాసకులకు అవగాహన కల్పించండి. గంటలు, నిముషములు, సెకన్ల కొలతల పరస్పర సంబంధంపై అవగాహన కల్పించండి.

- గడియారంలో లావుగా మరియు చిన్నగా వున్న ముల్లు గంటల ముల్లు. ఇది గంటలను తెలియజేస్తుంది. గంటల ముల్లు ఒక అంకె నుండి రెండవ అంకెను చేరుటకు ఒక గంట సమయం తీసుకుంటుంది. ఇది 12 గంటల్లో డయల్ మొత్తం ఒకసారి చుట్టి వస్తుంది. 24 గంటలు (లేదా) ఒక రోజులో డయల్ చుట్టూ ఎన్నిసార్లు తిరుగుతుంది?

■ గడియారంలో దాని కంటే సన్నగా పొడవుగా వుండే ముల్లు నిముషముల ముల్లు. ఇది నిముషములను తెలియజేస్తుంది? నిముషాల ముల్లు ఒక అంకె నుండి రెండవ అంకెకు చేరుటకు 5 నిముషాలు పడుతుంది. ఇది 60 నిముషాలలో డయల్ మొత్తం ఒకసారి చుట్టి వస్తుంది.

■ గడియారంలో అన్నిటి కంటే సన్నగా పొడవుగా, వుండే ముల్లు సెకన్ల ముల్లు. సెకన్ల ముల్లు మిగతా ముల్లుల కంటే వేగంగా కదులుతుంది. ఇది సెకన్లను తెలియజేస్తుంది.




గడియారంలో

2 గంటలు అయ్యింది




గడియారంలో

5 గంటలు అయ్యింది

ఒక గంటలకు 60 నిమిషములు అయిన, 3 గంటలకు ఎన్ని నిమిషములు?

3 X 60 (లేక) 60 X 3

■ రండి గడియారంలో సమయం చూడడం నేర్చుకుందాం.

సాధారణంగా గడియారం డయల్‌లో 12 అంకెలు వుంటాయి. ప్రతి రెండు అంకెల మధ్య 4 చిన్న చిన్న గీతలు వుంటాయి.




గడియారం డయల్ మీద రెండు (లేక) మూడు రకాల ముల్లులు

తిరుగుతూ వుంటాయి.






మూడు ముల్లుల గడియారం

రెండు  ముల్లుల గడియారం

# డిజిటల్ గడియారం

డిజిటల్ గడియారాలలో సమయం నేరుగా రాయబడుతుంది. రైల్వేస్టేషన్, మొబైల్ ఫోన్‌లు మొదలగు వాటిలో డిజిటల్ గడియారాలు ఉంటాయి.

- ఈ గడియారాలలో సమయం ఎంతో చెప్పండి? రాయండి?







06:40

___ గంటలు

07:45

___ గంటలు

12:45

___ గంటలు

06:20

___ గంటలు

# 24 గంటల గడియారం

ఒక రోజులో 24 గంటలు ఉంటాయి. సాధారణంగా మనం 12 గంటల గడియారంతో సమయాన్ని చూస్తాము. దానిలో గంటల ముల్లు రోజంతా మొత్తం గడియారాన్ని రెండు సార్లు తిరుగుతుంది. ఒక సారి తిరగడానికి 12 గంటలు పడుతుంది, తర్వాత రెండవ సారి తిరగడం ప్రారంభమవుతుంది. ఈ గడియారంలో, మధ్యాహ్నానికి ముందు 'ఉదయం am' మరియు మధ్యాహ్నం తర్వాత 'సాయంత్రం pm' అని వ్రాయవలసి ఉంటుంది, అయితే 24 గంటల గడియారం అర్ధరాత్రి 12 గంటల నుండి పూర్తి 24 గంటలను చూపుతుంది. సాయంత్రం 5 గంటలకు 24 గంటల గడియారంలో 17:00గా చూపబడుతుంది. దీనిని రైల్వేస్టేషన్, విమానాశ్రయం మొదలైన ప్రదేశాలలో ఉపయోగిస్తారు.

**కాలపట్టిక**

అర్చన గౌతమి ఎక్స్‌ప్రెస్ ఎక్కి, కాకినాడ నుండి విజయవాడ జంక్షన్ వరకు ప్రయాణం చేస్తుంది. ఈ రైలు యొక్క కాల పట్టికను 24 గంటల గడియారం ప్రకారం సమయం ఇవ్వబడింది.

## 12737 గౌతమి ఎక్స్‌ప్రెస్ షెడ్యూల్

| క్ర.సం. సంఖ్య | స్టేషన్ పేరు | చేరుకునే సమయం | విడిచి పేట్టే సమయం | దూరం కి.మీ.) |
|---|---|---|---|---|
| 1. | కాకినాడ | --- | 20:33 | 2 |
| 2. | రాజమండ్రి | 21:35 | 21:40 | 65 |
| 3. | తాడేపల్లి గూడెం | 22:22 | 22:24 | 107 |
| 4. | విజయవాడ జంక్షన్ | 00:15 | 00:30 | 214 |

**పైన ఇచ్చిన కాల పట్టికను చూసి చెప్పండి.**

1. అర్చన విజయవాడ జంక్షన్ ఎప్పుడు చేరుకుంటుంది? 12 గంటల గడియారంలో అప్పుడు సమయం ఎంత?
2. కాకినాడ నుండి విజయవాడ జంక్షన్ చేరుకోవడానికి ఎంత సమయం పడుతుంది?
3. కాకినాడ నుండి విజయవాడ జంక్షన్‌కి ఎన్ని కిలోమీటర్ల దూరం ఉంది?
4. రాజమండ్రి నుండి విజయవాడ జంక్షన్ వరకు ఎంత దూరం ఉంది?

# క్యాలెండర్

సంవత్సరానికి 12 నెలలు ఉంటాయి. కొన్ని నెలలకు 30 రోజులు ఉంటాయి. కొన్నిటికి 31 రోజులు ఉంటాయి. ఫిబ్రవరి నెలకు 28 లేదా 29 రోజులు ఉంటాయి. సంవత్సరంలో మొదటి నెల జనవరి మరియు ఆఖరి నెల డిసెంబరు.




ఏ సంవత్సరం మొత్తం రోజుల సంఖ్య 4చే నిశ్శేషంగా భాగింపబడుతుందో ఆ సంవత్సరంలో ఉండే ఫిబ్రవరి నెలకు 29 రోజులు ఉంటాయి. ఉదాహరణకు 2016 మరియు 2020 సం॥లో ఫిబ్రవరి నెలకు 29 రోజులు ఉన్నాయి. 2024 మరియు 2028లో కూడా ఫిబ్రవరి నెలలో 29 రోజులు ఉంటాయి.

మిగిలిన సంవత్సరాలలో ఫిబ్రవరి నెలకు 28 రోజులు ఉంటాయి.

ఫిబ్రవరి నెల 29 అయిన సంవత్సరంలో 366 రోజులు ఉన్నాయి.

వారానికి 7 రోజులు ఉంటాయని మనందరికి తెలుసు. వారంలో మొదటిరోజు ఆదివారం మరియు చివరిది శనివారం. క్యాలెండరులో ప్రతీ నెలకు ఒక పేజీ ఉంటుంది. నెలలో ఎన్ని వారాలు ఉన్నాయో, ఏ ఏ రోజులలో ఏ ఏ పండుగలు వస్తాయో అన్ని వివరాలు ఉంటాయి.

కింద ఇచ్చిన క్యాలెండరును చూడండి. అవగాహన చేసుకోండి



**ఇచ్చిన క్యాలెండరు బొమ్మను చూసి, కింది వాటికి సమాధానాలు రాయండి.**

1. ఈ నెలలో ఎన్ని ఆదివారాలు ఉన్నాయి?----------------------

2. 17 ఆగస్టు ఏ రోజు అవుతుంది?------------------------------

3. నెలలో 4వ శనివారం ఏ తారీఖు------------------------------

4. 19వ తారీఖు సోమవారమా?-----------------------------------

5. రమేష్ 6వ తారీఖున యాత్ర మొదలుపెట్టి 15వ తారీఖున ముగిస్తే అతను ఎన్ని రోజులు ప్రయాణం చేశాడు?---------------------

6. ఈ నెల ఏ వారంతో ముగుస్తుంది?---------------------------

7. రాణికి శనివారం రోజు శెలవు. ఐతే రాణికి ఈ నెలలో 5 శెలవులు వస్తాయా?-------------------------------------------

## క్యాలెండర్‌ని చూసి అర్థం చేసుకుందాం.




- సంవత్సరానికి 12 నెలలు ఉంటాయి.
- కొన్ని నెలలు 30 రోజులు.

  కొన్ని 31 రోజులు ఉంటాయి.
- ఫిబ్రవరి నెల 28 లేదా 29 రోజులు.
- సంవత్సరంలో మొదటి నెల జనవరి మరియు చివరి నెల డిసెంబర్
- సంవత్సరానికి 365 రోజులు.
- వారానికి 7 రోజులు ఉంటాయని తెలుసు.
- మొదటి రోజు ఆదివారం, చివరి రోజు శనివారం

**ఫిబ్రవరి నెల 2023 క్యాలెండర్ క్రింద ఇవ్వబడింది. గమనించి పూర్తి చేయండి.**




- ఈ నెలలో ఎన్ని శనివారాలు ఉన్నాయి? --------------
- ఫిబ్రవరి 17 ఏ రోజు? --------------
- నెలలో నాల్గవ శనివారం ఏ తేదీన ఉంది? --------------
- 19వ తేదీ సోమవారం అవుతుందా? --------------
- ఈ నెల ఏ రోజున ముగుస్తుంది? --------------
- రెండవ శనివారం తేదీ ఎంత? --------------
- మొదటి తేదీ ఏ రోజు ? --------------
- ఈ నెలలో ఎన్ని రోజులు ఉన్నాయి? --------------
- మొదటి సోమవారం తేదీ ఎంత? --------------
- చివరి ఆదివారం తేదీ ఎంత? --------------
- మూడవ శుక్రవారం తేదీ ఎంత? --------------
- ఈ ఫిబ్రవరి నెలలో ఎన్ని ఆదివారాలు ఉన్నాయి? --------------
- రోజుల కింద ఇవ్వబడిన సమాచారం ఏమిటి? --------------
- ఒకవేళ అర్చన 6న ప్రయాణం మొదలు పెట్టి 15న చేరిన, ప్రయాణాన్ని ముగించడానికి, ఆమెకి ఎన్ని రోజులు పట్టింది? ----------




అ) సంవత్సరానికి ఎన్ని నెలలు ఉంటాయి? --------------

ఆ) సంవత్సరంలో అన్ని నెలల పేర్లును వ్రాయండి. --------------

ఇ) జనవరి నెలలో ఎన్ని రోజులు ఉన్నాయి? --------------

ఈ) నవంబర్‌లో నెలలో ఎన్ని రోజులు ఉన్నాయి? --------------

ఉ) ఫిబ్రవరి నెలల ఎన్ని రోజుల ఉన్నాయి? --------------

ఊ) 31 రోజులు ఉన్న నెలల పేర్లను వ్రాయండి. --------------

ఎ) 30 రోజులు మాత్రమే ఉన్న నెలల పేర్లను వ్రాయండి. --------------

ఏ) బుజ్జి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 22న పుట్టినరోజు సంబరాలు చేసుకుంటుంది. మీరు దీన్ని క్యాలెండర్‌లో చూపించగలరా?

ఐ) మీరు మీ పుట్టినరోజును ఎప్పుడు జరుపుకుంటారు? తేదీని ఎలా వ్రాయాలో మీకు తెలుసా? ఒక ఉదాహరణతో చూద్దాం.

ఒ) 1947 ఆగస్టు 15న మనకు స్వాతంత్ర్యం వచ్చింది.

అర్జున్ పుట్టిన తేది : 23 నవంబరు 2005

మీ పుట్టిన తేది : --------------

కింది పట్టికను పూరించండి.

| ముందు నెల | నెల పేరు | తరువాత నెల |
|---|---|---|
| | సెప్టెంబరు | |
| | ఏప్రిల్ | |
| | అక్టోబరు | |
| | ఫిబ్రవరి | |
| | జూన్ | |
| | మార్చి | |
| | నవంబరు | |

7వ పాఠం

# మా ఇంటి మహాలక్ష్మి

ఇవి నేర్చుకుందాం

క్ష

బ్యాంకు పత్రాలను నింపడం

## 1. బొమ్మను చూచి, పదాలు చదవండి



నక్షత్రం



పరీక్ష



శిక్షణ



పక్షులు



క్షీరం



క్షయ

ఉపాధ్యాయునికి సూచన : ప్రతీ అభ్యాసకునిచే వేలితో అన్ని చిత్రాలను గుర్తించి వాటి కింది పదాలను చదివించాలి.

క్ష

| | | | | |
|---|---|---|---|---|
| క్షయ | క్షణం | క్షమ | లక్ష | పక్షులు |
| క్షమాపణ | శిక్ష | నక్షత్రం | పరీక్ష | క్షీరం |

క్ష క్ష

క్ష క్ష

క్ష క్ష

క్ష క్ష

**1. కింది ఇవ్వబడిన ఫారం పూర్తి చేయండి.**

పేరు : ----------------------------------------

నెలసరి ఆదాయం : ----------------------------------------

ఇంటి అవసరాలకు అయ్యే ఖర్చు : ------------------------------

ఇతర ఖర్చులు : ----------------------------------

పొదువపు : ----------------------------------

అప్పు : ----------------------------------

**2. క్రింది వాక్య భాగాలను అర్థవంతంగా గీత గీచి, కలపండి.**

| | |
|---|---|
| 1. ఏ.టి. యం.కార్డు | ఆదాయం - పొదుపు - ఖర్చుల సంబంధం |
| 2. ఎవరతోనూ పంచుకోకూడదు | కష్టమర్ గురించి తెలుసుకోవడం |
| 3. భీమ్ యాప్ | ఎక్కడినా డబ్బు తీసుకోవచ్చు |
| 4. ఆర్థిక అక్షరాస్యత | పిన్ నంబర్ |
| 5. కె.వై.సి | ఇ-చెల్లింపులు |

# బ్యాంకు పత్రాలను నింపడం ఎలా...?

బ్యాంకు ఖాతా నుండి డబ్బును విత్‌డ్రా చేసుకోవటానికి లేదా మరొకరికి చెల్లించటానికి చెక్కును ఉపయోగించవచ్చు. కింది చిత్రాన్ని చూసి, చెక్కును ఎలా పూర్తి చేయాలో సాధన చేయించండి.




బ్యాంకు ఖాతాలో డబ్బు జమచేయటానికి, డిపాజిట్ స్లిప్ నింపాలి. కింది చిత్రాన్ని చూసి డిపాజిట్ స్లిప్ నింపడం సాధన చేయించండి.



బ్యాంకు ఖాతాలో డబ్బు జమ చేసేందుకు స్లిప్ నింపినట్లే బ్యాంకు ఖాతా నుండి డబ్బు విత్‌డ్రా చేసేందుకు కూడా స్లిప్ నింపాల్సి ఉంటుంది. కింది చిత్రాన్ని చూసి స్లిప్ నింపడం సాధన చేయించండి.

## విత్ డ్రా స్లిప్




రవి, షబానాకు రూ. 7.300/- చెక్కు ఇవ్వాలి. చెక్కు నింపడంలో రవికి సహాయం చేయండి.

## చెక్కు



జాన్ బ్యాంక్‌లో రూ. 170/- జమ చేయాలనుకున్నాడు. డబ్బు జమ చేయటానికి జాన్‌కు ఫామ్ నింపడంలో సహాయం చేయండి.

డబ్బు జమ చేయు పత్రం బొమ్మ


PAY-IN-SLIP CASH/TRANSFER
STATE BANK OF INDIA
Branch
Date ........ 20
TYPE OF ACCOUNT : SB/CA/RD/CC/TL
A/c No.
For the credit of the Bank Account of
Details of Cash/Cheques (Overleaf)
Cash Deposit in the A/c
Cash handling Chrg.
Total Deposit
Rupees (in words)
For Office Use
SWO
Cash Officer/Passing Officer

PAY-IN-SLIP
STATE BANK OF INDIA
Branch
CASH/TRANSFER
Please use separate slips for depositing cash, cheque, drafts etc.
Date ........ 20
Type of Account ( ✓ )
Account No.
SB | CA | RD | CC | TL
For the credit of the Bank Account of
NOTE : Please furnish details of cash/cheque overleaf
₹ | P.
Cash Deposit in the Account
Cash Handling Chrg. (CC/CA) other than 'P' Segment Cust.
Total Deposit (in words) ₹
Mobile/Telephone No.
PAN No.
Branch
Code No
Deposit is made for Non Home Branch
Signature of the Depositor
For Office Use
SWO
Cash Officer/Passing Officer

రాజయ్య బ్యాంకు నుండి రూ. 2000 రూపాయలు విత్‌డ్రా చేయాలనుకున్నాడు. డబ్బు విత్‌డ్రా చేయటానికి రాజయ్యకు ఫామ్ నింపడంలో సహాయం చేయండి.

డబ్బు విత్‌డ్రా ఫామ్


खाताधारक का (के) नाम / Name of the Account Holder(s)........................
भारतीय स्टेट बैंक
STATE BANK OF INDIA
शाखा / BRANCH
बचत बैंक आहरण फार्म
SAVINGS BANK WITHDRAWAL FORM
दिनांक
Date ......................
नोट : यह फार्म चेक नहीं है। इस फार्म के साथ पासबुक प्रस्तुत नहीं किए जाने पर भुगतान के लिए इनकार किया जाएगा। यह भुगतान केवल मूल (होम) शाखा में ही किया जाएगा।
NOTE : This form is not a Cheque. Payment will be refused if the pass book is not produced with this form. This payment will be made only at the Home Branch.
खाता संख्या
ACCOUNT NUMBER
कृपया मुझे / हमें Please pay self/ourselves ₹.............................. (₹ ..............................
.............................................................. मात्र/ only)
का भुगतान करें और मेरे /हमारे उपर्युक्त बचत/बैंक खाते को यह राशि नामे करें I/ and debit the amount to my/our above savings bank account.
फोन/मोबाइल नं./Phone/Mobile No.
खाताधारक (कों) के हस्ताक्षर Signature(s) of the Account Holder(s)
कार्यालय उपयोग हेतु/FOR OFFICE USE
पासकर्ता/Passed by | हस्ताक्षर/Signature | पासकर्ता/Passed by | हस्ताक्षर/Signature
एसडब्ल्यूओ/SWO | | पासकर्ता अधिकारी/PASSING OFFICER |

సుగుణకు వాళ్ళ గ్రామ వాలంటీర్‌కు మధ్య సంభాషణ ఇలా...

**సుగుణ :** అక్కా, బ్యాంక్ ఖాతా తెరవడం వల్ల ప్రయోజనం ఏమిటి?

**వాలంటీర్ :** సుగుణా! బ్యాంక్ ఖాతా తెరవడం వల్ల మనకు కొన్ని ప్రయోజనాలున్నాయి. అవి ఏమిటంటే...

- మనం జమ చేసిన డబ్బు సురక్షితంగా ఉంటుంది.
- జమ చేసిన మొత్తంకు వడ్డీ లభిస్తుంది.
- అవసరమైతే బ్యాంకుకు వెళ్ళి లేదా ఎ.టి.యం. నుండి డిపాజిట్‌ను విత్‌డ్రా చేసుకోవచ్చు.
- నగదు రూపంలో కాకుండా ఇంటర్నెట్ ద్వారా నగదు రహిత లావాదేవీలు కూడా జరుపవచ్చు.
- అలాగే ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా రైలు, బస్సు టికెట్లు, కరెంటు బిల్లు, ఫోన్ రీచార్జ్‌లు కూడా చేయవచ్చు.

| సుగుణ లావాదేవీల నివేదిక | | |
|---|---|---|
| 15 ఫిబ్రవరి | జమ | 2000 |
| 18 ఫిబ్రవరి | విత్‌డ్రా<br>మిగులు | 500<br>1500 |
| 4 మార్చి | జమ<br>మొత్తం | 1000<br>2500 |
| 11 మార్చి | విత్‌డ్రా<br>మిగులు | 600<br>1900 |
| 17 మార్చి | విత్‌డ్రా<br>మిగులు | 700<br>1200 |

| సుగుణ పాస్‌బుక్ | | | | |
|---|---|---|---|---|
| తేది | వివరము | జమ | విత్‌డ్రా | మిగులు |
| 15 ఫిబ్రవరి | నగదు | 2000 | - | 2000 |
| 18 ఫిబ్రవరి | నగదు | - | 500 | 1500 |
| 4 మార్చి | నగదు | 1000 | - | 2500 |
| 11 మార్చి | నగదు | - | 600 | 1900 |
| 17 మార్చి | నగదు | - | 700 | 1200 |

ఏప్రిల్ 4వ తేది సుగుణ రూ. 2500 జమచేస్తే, బ్యాంకు దాన్ని పాస్‌బుక్‌లో ఎక్కడ నమోదు చేసింది? సుగుణ ఖాతాలో మొత్తం ఎంత ఉంది?

## ఎ.టి.యం. కార్డు గురించి సంక్షిప్త సమాచారం

ఎ.టి.యం. నుండి డబ్బు డ్రా చేయటానికి ఒక ఎలక్ట్రానిక్ కార్డు ఉంటుంది. దీని సహాయంతో ఎక్కడైనా, ఏ సమయంలోనైనా డబ్బు తీసుకోవచ్చు. అలాగే మన ఖాతాలో ఎంత మొత్తం ఉందో కూడా తెలుసుకోవచ్చు.







**గుర్తుంచుకోండి :**

చెక్ యొక్క చెల్లుబాటు మనం చెక్కు ఇచ్చిన తేదీ నుండి 3 నెలల వరకు చెల్లుబాటు అవుతుంది. క్రాస్‌చెక్ కేవలం ఖాతాదారుని ఖాతాలోనికి మాత్రమే చెల్లించబడుతుంది.

## ఎవరితో పంచుకోవద్దు

1. (ఓ.టి.పి.)  2. పిన్ నంబర్

3. ఖాతా వివరాలు 4. వ్యక్తిగత వివరాలు

## కె.వై.సి. అంటే ఏమిటి?

కె.వై.సి. (మీ కస్టమర్ గురించి తెలుసుకోండి) అనేది ఒక వ్యక్తి యొక్క గుర్తింపు మరియు చిరునామాను బ్యాంకు ధృవీకరించే ప్రక్రియ. ఇప్పుడు ఆధార్‌కార్డుతో కూడా కె.వై.సి. చేయవచ్చు.

**కె.వై.సి. కోసం అవసరమైన పత్రాలు**

1. పాన్‌కార్డ్  2. విద్యుత్ బిల్లు

3. ఆధార్‌కార్డు  4. నివాస ధృవపత్రం




## ఆర్థిక అక్షరాస్యత అంటే ఏమిటి?

- డబ్బు - పొదుపు - ఖర్చు మధ్య సంబంధం గురించిన అవగాహన.

## పొదుపు గురించి మీ అవగాహన ఏమిటి?

- ఆదాయం ఖర్చు మరియు పొదుపులను పద్దు రాసుకుంటాను.
- అనవసరమైన ఖర్చులను తగ్గించుకుంటాను.
- పొదుపు అలవాటు చేసుకుంటాను.
- బ్యాంకు లేదా పోస్టాఫీసులో అకౌంట్ తీసుకుంటాను.
- పొదుపును అకౌంట్‌లో జమ చేసుకుంటాను.

**ఆర్థిక అక్షరాస్యులు కావడం వల్ల ప్రయోజనం ఏమిటి?**

- రాబోయే ఖర్చుల కోసం ముందుగానే సిద్ధంగా ఉంటారు.
- ఖర్చులు అదుపులోకి వస్తాయి.
- తెలివిగా ఖర్చు చేయగలుగుతారు.
- మీ అవసరాలను గుర్తించి జాగ్రత్తగా చేయగలుగుతారు.

**బ్యాంక్ ఖాతా తెరవడం వల్ల లాభాలు :**

- మీరు పొదుపు చేసిన డబ్బును బ్యాంకులో భద్రంగా దాచుకోవచ్చు.
- మీరు దాచుకున్న మొత్తానికి వడ్డీ పొందవచ్చు.
- అవసరమైతే డిపాజిట్ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు.

**బ్యాంక్ ఖాతా తెరవడానికి ఏమేమి అవసరమో టిక్ చేయండి.**

ఫొటో ఆధార్‌కార్డ్ పాన్‌కార్డు ఓటరు గుర్తింపు కార్డు

**బ్యాంకులో ఖాతా తెరిచిన తర్వాత మీరు బ్యాంకు నుండి ఏమి పొందుతారు ?**

చెక్‌బుక్ పాస్‌బుక్ డెబిట్ రూపే కార్డ్ (ఏటియమ్ కార్డు)

## భీమ్ యాప్ (BHIM)

భీమ్ యాప్ **(BHIM)** అనేది డబ్బు లావాదేవీల కోసం వాడే ఒక మొబైల్ యాప్. వీటిని ఇ-చెల్లింపులు అని కూడా అంటారు. ఇందులో మన మొబైల్ ఫోన్ ద్వారానే లావాదేవీలు జరుపవచ్చు.

- ఎంత దూరంలో ఉన్న వారికైనా, ఏ సమయంలోనైనా డబ్బు పంపవచ్చు.
- పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించవచ్చు.
- కరెంటు బిల్లులు చెల్లించవచ్చు.
- సరుకుల దుకాణాలు, సూపర్ మార్కెట్లలో డబ్బు చెల్లించవచ్చు.
- రుణం చెల్లించవచ్చు.




ఈయాప్‌ను ముందుగా ప్లే స్టోర్ నుండి BHIM యాప్ అని సెర్చ్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇందులో తెలుగుతో పాటు 12 భారతీయ భాషలు యాప్‌లో అందుబాటులో ఉంటాయి. స్టేట్‌బ్యాంక్‌తో పాటు 30 ఇతర బ్యాంక్ ఖాతాల డబ్బు లావాదేవీలు జరపవచ్చు.




దీనిలో ఖాతానెంబర్, ఫోన్ నెంబర్, UPI PIN నెంబర్‌లలో ఏదో ఒకదానిని ఉపయోగించి డబ్బు లావాదేవీలు జరుపవచ్చు. QR code సదుపాయం కూడా ఉంది.

**బ్యాంక్ ఖాతాను తెరవటానికి కావలసిన పత్రాలు :**

- ఆధార్ కార్డ్
- ఓటర్ కార్డ్
- పాన్ కార్డ్
- కరెంట్ బిల్లు
- నివాస ధృవపత్రం

**డెబిట్ కార్డును మనం చాలా పనులకు ఉపయోగించవచ్చు. అవి ఏవంటే...**

- షాపింగ్
- కిరాణా
- ఆన్‌లైన్ షాపింగ్
- టికెట్ బుకింగ్
- హొటల్ బుకింగ్
- ఆన్‌లైన్ చెల్లింపు
- స్కూల్ ఫీజు చెల్లింపు
- డబ్బు బదిలీ చేయటం

# వత్తులతో పాట

| | | | |
|---|---|---|---|
| అక్కకు | చుక్కకు | ్క | కావత్తు |
| మొగ్గకు | బుగ్గకు | ్గ | గావత్తు |
| పచ్చకు | మచ్చకు | ్చ | చావత్తు |
| బజ్జీకి | బుజ్జీకి | ్జ | జావత్తు |
| చెట్టుకు | బొట్టుకు | ్ట | టావత్తు |
| లడ్డుకు | జిడ్డుకు | ్డ | డావత్తు |
| కర్ణముకు | వర్ణముకు | ్ణ | ణావత్తు |
| అత్తకు | నత్తకు | ్త | తావత్తు |
| ఎద్దుకు | ముద్దుకు | ్ద | దావత్తు |
| అన్నకు | వెన్నకు | ్న | నావత్తు |
| అప్పుకు | పప్పుకు | ్ప | పావత్తు |
| సబ్బుకు | మబ్బుకు | ్బ | బావత్తు |
| అమ్మకు | బొమ్మకు | ్మ | మావత్తు |
| పొయ్యికి | గొయ్యికి | ్య | యావత్తు |
| కర్రకు | బుర్రకు | ్ర | రావత్తు |
| చెల్లికి | తల్లికి | ్ల | లావత్తు |
| అవ్వకు | బువ్వకు | ్వ | వావత్తు |
| స్పర్శకు | విమర్శకు | ్శ | శావత్తు |
| వర్షకు | హర్షకు | ్ష | షావత్తు |
| కస్సుకు | బస్సుకు | ్స | సావత్తు |
| అహ్హాకు | ఉహ్హాకు | ్హ | హావత్తు |


“ఒక పురుషునికి విద్యనందిస్తే, ఆ వ్యక్తి విద్యావంతుడవుతాడు.
అదే ఒక స్త్రీకి విద్యనందిస్తే, అ కుటుంబమంతా విద్యావంతులవుతారు.”
-పూలే
వయోజన విద్యాశాఖ
ఆంధ్రప్రదేశ్